**<u>పత్రికా ప్రకటన</u>**

**<u>విజయవాడ నగర పోలీసు కమీషనర్ వారి కార్యాలయము</u>**

**తేదీ : 02.02.2022**

PRC సాధన కమిటీ JAC వారు ది 03.02.2022వ తేదీన "ఛలో విజయవాడ" పిలుపు ఇచ్చి విజయవాడ BRTS Road నందు సీతన్నపేట గేట్ నుండి మధురానగర్ వరకు "ర్యాలీ తలపెట్టి మధురానగర్ వద్ద మీటింగ్ నిర్వహించాలనుకున్న **<u>"ఛలో విజయవాడ ర్యాలీకి అనుమతి నిరాకరించ బడినది".</u>**

**ది.03.02.2022 తేదీ ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయవాడ BRTS రోడ్డు నందు వాహన రాక పోకలు అనుమతించబడవు.**

ప్రజల సౌకర్యార్ధం ఈ క్రింది విధంగా ట్రాఫిక్ మళ్ళించ బడును. కావున ప్రజలు, వాహనదారులు గమనించి అనుసరించ గలరు.

అన్ని వాహనములు ది.03.02.2022 ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ క్రింద సూచించిన విధంగా మళ్ళించడం జరుగుతుంది.

1. సింగ్ నగర్, వాంబే కాలనీ, కండ్రిక, నున్న వైపు నుండి BRTS రోడ్డు ద్వారా నగరములోనికి వచ్చు వాహనదారులు, బుడమేరు మీదుగా > ప్రభాస్ కాలేజ్ > FCI > ఏలూరు లాకులు మీదుగా సిటీ లోనికి వెళ్ళవలెను.

2. దేవి నగర్, మధురానగర్, ముత్యాలంపాడు, సత్యనారాయణపురం వైపు నుండి BRTS రోడ్డు మీదుగా నగరములోనికి వెళ్ళు వాహనదారులు, గవర్నమెంట్ ప్రెస్ మీదుగా > G.S. RAJU Road మీదుగా > సత్యనారాయణపురం పాత పోలీస్ స్టేషన్ మీదుగా ప్రభాస్ కాలేజ్ > FCI > ఏలూరు లాకులు మీదుగా సిటీ లోనికి వెళ్ళవలెను.

3. రామవరప్పాడు, గుణదల వైపు నుండి వచ్చు వాహనదారులు, పడవలరేవు వద్ద నుండి ఏలూరు రోడ్ మీదుగా సిటీ లోనికి వెళ్ళవలెను.

4. గాంధీనగర్, పెజ్జోనిపేట, కేదారేశ్వర పేట, అయోధ్యనగర్ వైపు నుండి బి.ఆర్.టి.ఎస్. రోడ్డు మీదుగా సింగ్ నగర్, నున్న వెళ్ళు వాహనదారులు, FCI > ప్రభాస్ కాలేజ్ > సింగ్ నగర్ ప్లైఓవర్ మీదుగా వెళ్ళవలెను.

5. వన్ టౌన్, టూ టౌన్, భవానిపురం, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం, వైపు నుండి వచ్చు వాహనదారులు యర్రకట్ట మీదుగా FCI > ఏలూరు లాకులు మీదుగా సిటీ లోనికి వెళ్ళవలెను.

6. వన్ టౌన్, టూ టౌన్, భవానిపురం, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం, వైపు నుండి వచ్చు వాహనదారులు, సింగ్ నగర్ మరియు నున్న వైపు వెళ్ళుటకు యర్రకట్ట మీదుగా ప్రభాస్ కాలేజ్ > సింగ్ నగర్ ప్లైఓవర్ మీదుగా వెళ్ళవలెను.

కావున ది:03.02.2022న "PRC సాధన కమిటీ, చలో విజయవాడ కార్యక్రమంనకు అనుమతి నిరాకరించి, ట్రాఫిక్ అవాంతరాలు, ప్రజలకు ఇబ్బందులు సాధ్యమైనంత కనీస స్థాయిలో ఉండేందుకుగాను చేపట్టిన ట్రాఫిక్ మళ్ళింపు చర్యలను నగర ప్రజలందరు గమనించి పోలీసు శాఖకు సహకరించగలరని మనవి.

--x--